## ధాన్యం కొనుగోళ్లు మరింత వేగవంతం



మెయిన్‌లో

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం | 14 నవంబరు, 2025 | పేజీలు : 08

### విధులకు డుమ్మా కొట్టి వేతనాలు తీసుకున్న డాక్టర్ల

# వేతనం రికవరీ చేయాలి

- గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రోకర్ల దందాను ఆరికట్టాలి,
- నిబంధనలకు విరుద్ధంగా జిల్లాలో ప్రైవేటు ఆసుపత్రుల నిర్వహణ,
- జిల్లాకు ఈఎస్ఐ ఆసుపత్రి మంజూరుకు కృషిచేస్తా,
- రైతలను తరుగు పేరిట మిల్లర్లు వేధింపులకు గురిచేయద్దు,
- ప్రోటోకాల్‌పై అధికారులు తమపద్ధతి మార్చుకోకుంటే చర్యలు తప్పవు,
- సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ఎంపి రఘునందన్‌రావు ఆ గ్రహం



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో విధులకు హాజరుకాకుండ డుమ్మా కొడుతూ ..రిజిష్టర్‌లో సంతకాలు పెడుతూ నెలనెల వేతనాలు తీసుకుంటున్నారని..వారు తీసుకున్న వేతనం డబ్బులు రికవరీ చేయాలని మెదక్ ఎంపి రఘునందన్‌రావు డిసిహెచ్ అన్నపూర్ణను ఆదేశించారు. గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో కొందరు బ్రోకర్లుగా వ్యవహరిస్తూ ప్రైవేటు ఆసుపత్రిలకు చికిత్సకు రెఫర్ చేస్తున్నట్లు దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపి ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేవరకు ఆసుపత్రిలో 1.80 కోట్ల నిధులు ఉన్నాయని. అ నిధులను ఎందుకు ఖర్చుచేశారో తనకు పూర్తి వివరాలు అందించాలని డిసిహెచ్‌ను ఆదేశించారు. గురువారం సిద్దిపేట జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అభివృద్ది.కోఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటి (దిశ)సమావేశంలో ఎంపి రఘునందన్‌రావు, కలెక్టర్ హైమావతి, జిల్లా అధికారులతో కలసి మాట్లాడారు. నూతన ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఆసుపత్రికి వచ్చే నిధులు వివరాలను అందించాలని సూచించారు. జిల్లాలో ప్రైవేటు ఆసుపుత్రుల్లో ఎక్కడ కూడ ప్రభుత్వ నిబంధనలు పాటించటం లేదని, ఫైర్ సెఫ్టీ, పార్కింగ్ నిబంధనలు ఏమిలేవన్నారు. ఆసుపత్రిలో చికిత్సకు ధరల పట్టిక ఏర్పాటు చేయటం లేదన్నారు. వైద్యాధికారులు తనిఖీలు చేపట్టి నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ ఆదేశించారు. జిల్లా కేంద్రంలో లక్షకు పైగా కార్మికులుంటే ఈఎస్ఐ ఆసుపత్రి మంజూరు చేయిస్తానని, కార్మికుల వివరాలను తనకు అందించాలని కార్మికశాఖ అధికారిని ఆదేశించారు. గత ఎంపిలు అభివృద్ది పనులు కోసం నిధులు మంజూరు చేస్తే ఇప్పటివరకు పనుల ప్రారంభించకుండ, ప్రారంభించిన పనులు పూర్తి చేయకుండ నిర్లక్ష్యం చేయటం ఏంటని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏమైన రాజీవ్ రాహదారి నిర్మిస్తున్నారా? లేక ఎయిర్ ఫోర్టు కడుతున్నారా అని ప్రశ్నించారు. 16, 17వ లోకసభ నిధులు పెండింగ్‌లో పెట్టడం సరికాదని పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 2019–20లో ఎంపి నిదుల నుండి మంజూరైన పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. దుబ్బాక రామసముద్రం చెరువు అభివృద్ధికి ఎన్ని నిధులు వచ్చాయి, ఎన్ని ఖర్చు చేశారో వివరాలను అందించాలని. లేకుంటే విజిలెన్స్ విచారణ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. దుబ్బాకలో కెసిఆర్ స్కూల్‌కు 15 కోట్లు నిర్మిస్తే కేవలం 350 మంది విద్యార్థులు ఉండటం సరికాదని, విద్యార్థుల సంఖ్యను పెంచేలా చర్యలు తీసుకోవాలని డిఈఓ శ్రీనివాస్‌రెడ్డిని ఆదేశించారు. జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా రైతుల భూములపై డోన్ ద్వారా సర్వే చేయటం ఏంటని ఎంపి ప్రశ్నించారు. ఇప్పటికే మల్లన్నసాగర్ నిర్మాణం పేరిటం ఏంతో భూమిని రైతులు కోల్పోయారని. మరోసారి భూమి అంటే ఏలా ఇస్తారన్నారు. మరోసారి సర్వేకు వెళ్లితే రైతుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఎంపి హెచ్చరించారు. ధాన్యం దిగుమతిలో మిల్లర్లను రైతులను తరుగు పేరిట ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఒకవైపు అధికారులు ఆకాల వర్షాలతో తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తామని హామీనిస్తారని, తీరా కొనుగోళ్లలో కొర్రీల పెడుతూ రైతులు ఇబ్బందులను పెడుతూ కోత పెడుతున్నారన్నారు. ధాన్యం దిగుమతిలో సైతం రైతులను తరుగు పేరిట ఇబ్బంది పెట్టవద్దని సూచించారు. పత్తి కొనుగోళ్లలో తేమశాతం పేరిట రైతులను మిల్లర్ యజమానులు రైతులను అవస్థలకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రాగన్ ఫ్రూట్, ఆవకాడోలాంటి పంటలను సాగుచేసి రైతులను ప్రోత్సహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చేపపిల్లలలను ఇతర జిల్లాల నుండి తీసుకవచ్చి పంపిణీ చేస్తున్నారని ఇక్కడే చేపపిల్లల పెంపకం కేంద్రాలను ఏర్పాటు చేయాలని,అందుకు అవసరమగు స్థలాలను గుర్తించాలని ఇరిగేషన్ అధికారులన ఆదేశించారు. తొగుటలో మల్లన్నసాగర్ నిర్మాణం పేరిట మట్టి కుప్పలు పెద్దగా పోశారని వాటిని వేలం వేయాలని ఇరిగేషన్, మైనింగ్ అధికారులకు సూచించారు. జిల్లాలో అధికారులు ఏవ్వరు ప్రోటోకాల్ పాటించటం లేదని , ఒకరోజు ముందుగా అభివృద్ధి కార్యాక్రమాలకు రావాలని సమాచారం ఇస్తున్నారిని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. అధికారులు తమ పద్ధతి మార్చుకోకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ అశ్రీత్ కుమార్ రోజు అనేక ఫిర్యాదులు వస్తున్నాయని, ఇష్టరాజ్యాంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కమిషనర్ తన పనితీరు మార్చుకోకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా ఆదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్‌డిఎ జైదేవ్ ఆర్య, డిఎఓ స్వరూప, ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, ఆర్అండ్‌బి, పంచాయత్‌రాజ్, వైద్య, విద్య, నీటిపారుదల , విద్యుత్‌శాఖ, జిల్లా వివిధశాఖల అధికారుల తదితరులు పాల్గొన్నారు.



## తడి పొడి చెత్తను వేరుగా సేకరించండి

- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
- శివనగర్‌లో శానిటేషన్ తనిఖీల నిర్వహణ..
- సెట్ బ్యాక్ నిబంధనలు పాటించేలా చూడాలని అధికారులకు ఆదేశం...



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**ప్రతి ఇంటి నుండి తడి పొడి చెత్తను వేరుగా సేకరించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శానిటేషన్ తనిఖీల్లో భాగంగా బల్దియా పరిధిలో 34వ డివిజన్ శివ నగర్‌లో కమిషనర్ ఆకస్మికంగా శానిటేషన్ తనిఖీలతో పాటు పోతన నగర్‌లో గల సెకండ్ ట్రాన్స్పర్ స్టేషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి స్వచ్ఛ ఆటో రూట్ ఆప్టిమైజేషన్ ప్రకారం తిరుగుతుంతా? స్వచ్ఛ ఆటో పరిధిలో ఉండే 600 గృహాలకు 4 సిబ్బందిని నియమించి వారి విధులు నిర్వహించుకుంటు స్వచ్ఛ ఆటోకు చెత్తను అందజేస్తున్నారా? లేదో చూసుకోవాలని ప్రజలు తడి పొడి చెత్త వేరుగా అందించేలా చూడాలని బిల్డింగ్ అనుమతులు మంజూరు చేసే క్రమంలో సెట్ బ్యాక్ నిబంధనలు పాటిస్తున్నారా లేదో పరిశీలించాలని టౌన్ ప్లానింగ్ అధికారులు ఆదేశించారు. స్మార్ట్ గార్బేజి వర్నరబుల్ పాయింట్స్ లేకుండా ప్రతి ఇంటి నుండి చెత్తను విధిగా సేకరించాలని కమిషనర్ అన్నారు. అనంతరం పోతన నగర్‌లో గల సెకండ్ ట్రాన్స్పర్ స్టేషన్‌ను సందర్శించి స్వచ్ఛ ఆటోల పనితీరు కంటైనర్ల పని విధానంను అడిగి తెలుసుకొని కొత్తగా ఏర్పాటు చేయబోయే బయో కంపోస్ట్ షెడ్‌ను కమిషనర్ ఈ సందర్భంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఏసిపి ఖలీల్, సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను, ఏఈ హబీబ్, టిపిటిఓ అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

## జనసేవా దళ్ కార్యకర్తలు పోరాటాలకు సిద్ధం




### జనసేవా దళ్ రాష్ట్ర కన్వీనర్ పంజాల రమేష్

**ప్రజాపక్షం/ నర్సంపేట :**మత ఉన్మాదానికి వ్యతిరేకంగా జనసేవా దళ్ కార్యకర్తలు పోరాటాలకు సిద్ధం కావాలని జనసేవా దళ్ రాష్ట్ర కన్వీనర్ పంజాల రమేష్ అన్నారు. సిపిఐ 100 సంవత్సరాల ముగింపు సభ ఖమ్మంలో 15 వేల మంది జనసేవా దళ్ ఎర్ర దండు కవాతు, లక్షలాదిమంది ప్రజలతో డిసెంబర్ 26న బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, ఈమేరకు గురువారం జనసేవా దళ్ వరంగల్ జిల్లా శిక్షణ శిబిరం రెండవ రోజు ఓ సిటీ గ్రౌండ్‌లో జరుగుతున్న సందర్భంగా పంజాల రమేష్ మాట్లాడుతూ దేశంలో మతతత్వ శక్తుల ఆగడాలు పెరిగిపోయి, మత ఉన్మాదులు దేశంలో వామపక్ష అభ్యుదయ భావాలు కలిగిన దళిత, మైనార్టీ మహిళల పైన దాడులు చేస్తూ హిందూ మత

తరువాయి 2లో

# వరద బాధితులకు ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఐఏఎస్ సూచన మేరకు వరద ప్రభావిత ప్రాంతాల బాధితుల సహాయార్థం టీఎన్జీవో, టీజీవో, ట్రేస్స, పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం,మిషన్ భగీరథ,నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం, డ్రైవర్స్ అసోసియేషన్ తదితర సంఘాల సహకారంతో 500 నిత్యావసర సరుకుల కిట్స్, బెడ్ షీట్స్ కొనుగోలు చేసి వాటిని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ద్వారా వరద ప్రభావిత ప్రాంతాల్లో నష్టపోయిన కుటుంబాలకు అందించుట కొరకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో వారికి జేఏసీ నేతలు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా జేఏసీ నేతలు వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను ఆదుకోవడం కొరకు కలెక్టర్ స్నేహ శబరీష్ ఐఏఎస్ సూచనలు మేరకు



ముందుకు వచ్చి సామాజిక బాధ్యతగా భావించి వారికి కావలసిన నిత్యావసర సరుకులు, బెడ్ షీట్స్ అందజేయడం అభినందనీయమని, ఉద్యోగులను వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల ఆదుకునేందుకు ముందుకు వచ్చేలా చేసిన కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరిష్, టీఎన్జీవో, టీజీవో, ట్రేస్సా, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం, డ్రైవర్స్ అసోసియేషన్ తదితర సంఘాల నేతలను అభినందించారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్, ఆకవరపు శ్రీనివాస కుమార్ మాట్లాడుతూ ఉద్యోగులుగా సామాజిక బాధ్యతతో ప్రజలకు సహాయ సహకారాలు అందించుటకు ఎల్లవేళల ముందు ఉంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్, టీజీవో అధ్యక్షులు ఆకవరం శ్రీనివాస కుమార్ , టీఎన్జీవో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, కోశాధికారి పనికెల రాజేష్, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకవర్గ సభ్యుడు ఈ వి శ్రీనివాస్ రావు, గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్, టీ ఎన్ జి ఓస్ కేంద్ర సంఘ ఉపాధ్యక్షులు రాము నాయక్, జిల్లా నేతలు రాజీవ్ రాజ్, పృధ్వి, మహబూబ్, మల్లేశం, సుధాకర్, నిఖిల్, వెంకటస్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు పంట నష్టపరిహారం అందించాలి

**ఎకరాకు 25000 చెల్లించాలి**

**ప్రజాపక్షం/ నర్సంపేట :** పంట వేసిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ , డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి డిమాండ్ చేశారు. గురువారం నర్సంపేట ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల లక్షల ఎకరాలు పంట నాశనం అయిందని, దీంతో రైతులు దుఖః సాగరంలో మునిగిపోయారన్నారు. ఐదు లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగితే కేవలం లక్ష ఎకరాల్లోనే పంట నష్టపోయినట్లు ప్రాథమిక నిర్ధారణకు రావడం సరైనది కాదన్నారు. పంట వేసిన ప్రతి రైతుకు వర్షాల నష్టాల వల్ల పంట నాశనం అయిందని, ప్రతి రైతుకు ఎకరానికి 25వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపడం తగదని, వెంటనే నష్టపరిహారం అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కలకోట్ల యాదగిరి , విద్యార్థి సంఘం నాయకుడు కల్లేపల్లి రాకేష్, అజయ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేవా దళ్ కార్యకర్తలు పోరాటాలకు సిద్ధం

**(మొదటి పేజీ తరువాయి)**

భావాలను బలవంతంగా ప్రజలపై రుద్దేందుకు ప్రయత్నాలు చేస్తూ, ఈ దేశ లౌకిక వ్యవస్థను భారతదేశ రాజ్యాంగాన్ని కించపరుస్తూన్న అలాంటి శక్తులను, వ్యక్తులను ఎదుర్కొంటూ మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వమని పోరాడేందుకు జనసేవా దళ్ కార్యకర్తలకు శిక్షణ ఇస్తున్నట్లు ఆయన అన్నారు. దేశంలో విపత్కర పరిస్థితులు, సునామీలు, తుఫాన్లు, వరదలు, అగ్ని, రోడ్డు, రైలు ప్రమాదాల ఏర్పడినప్పుడు ప్రజలు ఇబ్బందులకు గురవుతు ఉంటే ప్రజలకు సేవలు చేస్తూ వారికి అండగా నిలబడి సహాయ సహకారాలు అందించేందుకు పార్టీ సభలు సమావేశాలు ప్రదర్శనలు జరిగినప్పుడు ప్రజల్ని క్రమశిక్షణతో నడిపిస్తూ పార్టీ నాయకులకు రక్షణగా నిలబడి పనిచేసే విధంగా కార్యకర్తలకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి ఎస్కే బాష్ మియా మాట్లాడుతూ సిపిఐ ఈ సందర్భంగాపార్టీ 100 సంవత్సరాల ముగింపు సభ ఖమ్మంలో డిసెంబర్ 26న లక్షలాదిమంది ప్రజలతో బహిరంగ సభ 15 వేల మంది జనసేన కార్యకర్తలు ఎర్రదండు కవాతు నిర్వహించడం జరుగుతుందని ఆ సభలో ప్రపంచ దేశాల కమ్యూనిస్టు పార్టీ నాయకులు భారత దేశ కాకలు తీరిన కమ్యూనిస్టు యోధులు పాల్గొని ప్రసంగించడం జరుగుతుందన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల రవి, జిల్లా సహాయ కార్యదర్శులు పనాస ప్రసాద్, దండు లక్ష్మ ణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గుండె బద్రి, బుస్స రవీందర్, కందిక చెన్నకేశవులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పార్థసారథి ల్యాదల్ల శరత్, జిల్లా సమితి సభ్యులు ఓర్సు రమేష్, చిట్యాల సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాల ద్వారా పనులు సాధించుకున్న హమాలీ కార్మికులు

**ప్రజాపక్షం/ నర్సంపేట :** పోరాటాల ద్వారా పనులను సాధించుకున్న హమాలీ కార్మికులు అని కార్మిక సంఘం ఏఐఎఫ్టీయూ (న్యూ) రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేశం అన్నారు. నర్సంపేట డివిజన్ అంబుజా, ఎసిసి, సురక్ష సిమెంట్ నర్సంపేట డివిజన్ డీలర్ల వద్ద పనిచేయుచున్న హమాలీ కార్మికులకు, యజమానులకు మధ్య పని విధానంలో వచ్చిన సమన్వయ లోపం కారణంగా గత కొన్ని సంవత్సరములుగా పనిచేయుచున్న హమాలీ కార్మికులను వద్దని నూతనంగా డీలర్ షిప్ తీసుకున్న సాగర్ రెడ్డి బీహార్ లేబర్‌తో పని చేయించుకుంటానని ఆలోచన ఉన్నందున మా హమాలీ పనులను మేమే చేసుకుంటామని గత 20 రోజులుగా హమాలీ కార్మికులు ఏఐఎఫ్టియు (న్యూ) అనుబంధ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేయగా గురువారం కార్మిక సంఘ నాయకులు, కార్మికులు, డివిజన్ డీలర్ సాగర్ రెడ్డి, గోదాం యజమాని చంద్రశేఖర్, మోతే జైపాల్ రెడ్డిల సమక్షంలో పని విధానం గురించి చర్చలు జరిపి గత కొన్ని సంవత్సరములుగా సిమెంట్ డీలర్ వద్ద పనిచేయుచున్న హమాలీ కార్మికులు యధావిధిగా కొనసాగాలే నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.



డీలర్ షిప్ యజమానికి పనులకు ఎలాంటి ఆటంకం జరగకుండా హామాలి కార్మికులు పనులు చేయాలని ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. నర్సంపేట డీలర్ సాగర్ రెడ్డికి హమాలీ కార్మిక సంఘం ఏఐఎఫ్టియు (న్యూ) హమాలీ కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ చర్చలలో హమాలీ ముఠా పెద్దమనిషి సంఘం పట్టణ కార్యదర్శి మెరుగు జనార్ధన్, హమాలీ కార్మికులు ఇప్ప బాబు, ఐలయ్య కుమారస్వామి, రమేష్, రణధీర్, మధు, కదారి సదయ్య, ఆరెల్లి యాకయ్య, జెట్టిగట్టయ్య, వాసం యాకన్న, పులుసం శ్రావణ్, నాలం సతీష్, తోగరాజు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# యువజన సాహిత్యోత్సవాన్ని విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** సమూహా సెక్యులర్ రైటర్స్ ఫోరమ్ నవంబర్ 22 న హైదరాబాద్ లో నిర్వహిస్తున్న యువజన సాహిత్యోత్సవం పోస్టర్ ను, కరపత్రాన్ని 13 వ తేదీ సాయంత్రం 5 గంటలకు అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆవిష్కరించటం జరిగింది. సమూహా కార్యవర్గ సభ్యులు మెట్టు రవీందర్, కాత్యాయనీ విద్మహే దీనిని నిర్వహించారు. సమాజంలో మనుషులను విడగొట్టే, నియంత్రించే కులమత సంప్రదాయాల అడ్డుగోడలు రోజురోజుకు బలపడుతున్న సందర్భంలో గోడలను ఛేదించే అక్షరాలు, పదాల గురించిన అన్వేషణ , సమీకరణ అవసరాన్ని గుర్తించి సమూహా వర్డ్స్ ఎగైనెస్ట్ వాల్స్ గోడలను ఛేదించే అక్షరాలు అనే థీమ్ తో యువజన సాహిత్యోత్సవాలను తలపెట్టిందని చెప్పారు. గతనుగతిక బావనలకు తలవంచని యువతరం జీవితంలో రకరకాల రూపాలలో ఎదురయ్యే అవరోధాలను ధిక్కరిస్తున్న తీరును తెలుసుకొంటానికి యువ రచయితల భాగస్వామ్యంతో ఈ సదస్సు జరుగుతుందని తరాలమధ్య ప్రజాస్వామిక సంభాషణకు ఇది వేదిక అవుతుందని పేర్కొన్నారు. వెంగళరెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం ప్రసాదించిన ప్రజాస్వామిక హక్కుల స్ఫూహతో



యువత కదిలినప్పుడు సమాజానికి మేలు చేకూరుతుందని ఈ సభలు అందుకు ఉపయోగ పడతాయని చెప్పారు. యువతను వినటానికి,సరైన మార్గాన్ని సూచించటానికి కూడా ఈ సదస్సు ఉపయోగ పడుతుందని, రచయితలు, కళాకారులు పాల్గొనాలని కవులు బిల్ల మహేందర్ డాక్టర్ ఎం.శంకరనారాయణ, కళ తదితరులు పిలుపునిచ్చారు. కె.పురుషోత్తం, బదావత్ రాజు, బండారు సుజాత, కుంజ కళ్యాణి,అరుణ కీర్తి పతాక,వెంకటేశ్వర్లు, విలాసిని మొదలైన సాహిత్యసామాజిక కళారంగా ల ప్రతినిధులు సమూహ సాహిత్యోత్సవం నికి సంఘీభావంగా పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణం 10 వార్డులోని లక్క సారమ్మ గురువారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతిచెందారు. సారమ్మ మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ పూలమాల వేసి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థికసహాయం గా రూ. 5000ల సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎదరబోయిన రామస్వామి, మామిడాల బిక్షపతి, వలుస సత్యం, డాక్టర్ హరిబాబు, ఎదరబోయిన నవిన్, మూస్కు రాజేందర్, పసునూరి రమేష్, పస్తం ఎల్లా స్వామి, ఆరేపల్లి కిరణ్, బద్రునాయక్, గ్యారశ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాలో ఉద్యోగం సాధించిన మోడల్ స్కూల్ విద్యార్థులకు సత్కారం

**ప్రజాపక్షం/ భీమదేవరపల్లి:** ముల్కనూర్ మోడల్ స్కూల్ లో వృత్తి విద్య కోర్స్ టూరిజం హాస్పిటాలిటీ, బ్యూటీ వెల్నెస్ లో ఇంటర్న్ షిప్ శిక్షణ పొందిన 31 మంది ఇంటర్ ద్వితీయ విద్యార్థులకు సర్టిఫిక్సట్ ప్రదానం చేశారు. పాఠశాల లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనూష రెడ్డి ఎస్సార్ కాలేజీ ప్రిన్సిపాల్ అఫ్ హోటల్ మమానేజ్మెంట్ హుజురాబాద్ హాజరై విద్యార్థులను అభినందించారు. అలాగే సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా లో పాఠశాల నుండి 16 మంది విద్యార్థులకు ఉద్యోగం సాధించడం జరిగింది. ఉద్యోగ నియామక పత్రాలు అందించడం జరిగిందని ముల్కనూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ తెలియజేశారు.

## ఇల్లు నిర్మాణం అడ్డుకుంటున్నారని డీపీవోకు ఫిర్యాదు

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** ముప్పై ఏండ్ల క్రితం కొనుగోలు చేసిన ఇంటి స్థలం ఇప్పుడు తమదని కొందరు ఇబ్బందులకు గురిచేస్తున్నారని సట్ల రాజయ్య అనే వృద్ధుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. బాధితుడు రాజయ్య తెలిసిన వివరాల ప్రకారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో సట్ల రాజయ్య అదే గ్రామానికి చెందిన కనుకమ్మ వద్ద 4 గుంటల ఇంటి స్థలం కొనుగోలు చేసాడు. తనకు ఇల్లు లేకపోవడం తో కట్టుకునేందుకు సిద్దమవగా కనుకమ్మ సంబంధికులు గ్రామ పంచాయితీ ఫిర్యాదు చేసి అడ్డుకుంటున్నారని వాపోయాడు. ఇదే విషయంపై జిల్లా పంచాయతీ అధికారికి పిర్యాదు చేసినట్లు తెలిపారు.గ్రామం మధ్యలో ఉన్న భూమి తాను కొనుగోలు చేసినప్పుడు ఇండ్ల స్థలంగా ఉన్నదని, ఇప్పుడు వ్యవసాయ భూమిగా మారిందన్నారు. ఇండ్ల స్థలం అని రెవెన్యూ రికార్డులలో ఉన్న భూమి 2019లో రెవెన్యూ అధికారులు వ్యవసాయ పట్టా భూమిగా మార్చడం విడ్డూరంగా ఉందన్నారు. అక్కడ ఉన్న 18గుంటల భూమిలో చాలావరకు ఇండ్లు ఉన్నాయని చెప్పారు. అలాంటిది వ్యవసాయ భూమి అని పట్టాలు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. సదరు వ్యక్తులు అదే అదనుగా తమ వ్యవసాయ భూమి అని గ్రామం మధ్యలో ఉన్న స్థలంలో ఇండ్లు కూల్చివేస్తామని బెదిరింపులు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. కాగా డీపీవో ఆదేశాలతో మండల పంచాయతీ అధికారి నాగరాజు ఇరు పక్షాలకు నోటీసులు అందించి గురువారం విచారణ చేపట్టారు. ఇరువురి వాంగ్మూలం తీసుకున్న అధికారులు నివేదికను జిల్లా పంచాయతీ అధికారికి పంపిస్తామని తెలిపారు.

## రైతుల ప్రయోజనార్థం ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండలంలోని రెడ్లవాడ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సహకార సంఘం జిల్లా అధికారి నీరజతో కలిసి నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, సొసైటీ చైర్మన్ జలగం సంపత్‌రావులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు చెమట చుక్కకు సరైన ధర దక్కేలా ప్రభుత్వం కృషి చేస్తుందని, రైతులు ఈ కేంద్రాల ద్వారా తమ ధాన్యాన్ని సులభంగా విక్రయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి సాయికృష్ణ, మండల కోశాధికారి కెవి సుబ్బారెడ్డి, కోర్టు ఏజిపి బండి శివకుమార్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, కొత్తపల్లి రత్నం, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు సముద్రాల కనకయ్య, వంగాల బాబు, రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే గండ్ర



**ప్రజాపక్షం/రేగొండ:**పేద ప్రజల ఆరోగ్యం కొరకు ప్రజా పాలన ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం రేగొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రేగొండ, గొరికొత్తపల్లి మండలాల లోని వివిధ కారణాలతో వైద్యం చేయించుకున్న 37 మంది లబ్ధిదారులకు 12 లక్షల విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో హాస్పటలలో 7900 పోస్టులను నియామకం చేశామని అన్నా రు. అలాగే భూపాలపల్లిలో 215 పోస్టులను భర్తీ చేశామని పేద ప్రజలకు వైద్యం అందేలా కృషి చేస్తున్నామ ని అన్నారు. మహాలక్ష్మి పథకం కింద నెలనెలా నాలు గు లక్షల రూపాయలు ఆర్టీసీకి కడుతున్నామని, అలా గే ఆరు లక్షల రేషన్ కార్డులను ఇచ్చామని గుర్తు చేశా రు. పేద ప్రజలకు సన్నబియ్యం అందిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం 8 లక్షల అప్పులు చేసి రా ష్ట్రాన్ని అప్పగించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో మొదటిదప్ప 4 లక్షల 50 వేల ఇంద్రమ్మ ఇళ్ళను ప్రజా ప్ర భుత్వం ఇచ్చిందని అని తెలిపారు. ప్రజా ప్రభుత్వం వి ద్య, వైద్యంకి అధిక నిధులు మంజూరు చేసి వాటి బలోపేతానికి కృషి చేస్తుందని అన్నారు. నియోజకవర్గంలో రోడ్లు వాటర్ ట్యాంకుల నిర్మాణానికి అధిక నిధులు తీసుకువచ్చి పూర్తి చేస్తున్నానని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నానని రాష్ట్రంలోనే నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో ఉ ంచేందుకు ఆహర్నిశలు కృషి చేస్తున్నానని అన్నారు. ఆ రోగ్యశ్రీ వర్తించని వారు నిమ్స్ నుంచి వైద్య ఖర్చుల ని వేదికను తీసుకువస్తే ఎల్ఓసి ఇప్పిస్తానని అన్నారు. ని యోజకవర్గంలోని దేవాలయాలు పర్యటక కేంద్రాల అ భివృద్ధికి అధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నానని అన్నారు. ఐదు లక్షల ఆరోగ్యశ్రీని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 10 లక్షలకు పెంచామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, నాయకులు ఉమేష్ గౌడ్, పున్నం రవి, కొలెపాక సాంబయ్య, పట్టేం శంకర్, బ్రహ్మం, ఓం ప్రకాష్, రవీందర్ రెడ్డి, కిరణ్ పటేల్, సంతోష్, సుదర్శన్, క్రాంతి, వీరు నాయక్, రవీందర్, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మంజూరుకు రూ.10లక్షల నిధులు



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని తీగారం గ్రామంలో ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ సిఎం కడియం శ్రీహరి తీగారం గ్రామానికి సిఆర్ఆర్ఎస్‌సిపినిధుల కింద రూ.10 లక్షలను ఎస్‌సి కాలనీలోసిసి రోడ్డును మంజూరు చేయడం జరిగింది. దీంతో ఎస్‌సి కాలనీవాసులు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాధాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయపాల్, మాజీ ఎంపిటిసి సంధ్యా రాజేష్, నాయకులు అనిల్‌కుమార్, గోపాల్, రవీందర్, బిక్షపతి, సంపత్, కుమార్, స్వామి, కలకోట స్వామి, మల్లయ్య, పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనం రైతులే తయారు చేసుకోవాలి



**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:**మండల కేంద్రంలో నాణ్యమైన విత్తనం...రైతన్నకు నేస్తం" కార్యక్రమంలో భాగంగా వరి విత్తన క్షేత్రాలలో క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి ఎం మహేష్ ఆధ్వర్యంలో రైతు వనపర్తి రామయ్య, కోరం సంపత్, మంచాల నరసింహారావు, మిగతా రైతులు వ్యవసాయ క్షేత్రంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం వరంగల్ శాస్త్రవేత్తల బృందం రైతులకు వరి రకం డబ్ల్యూజిఎల్ 962 గుణ గణాల గురించి వివరించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ అధిక దిగుబడినిచ్చే వరి రకాన్ని రైతుల నుండి తోటి రైతులకు నాణ్యమైన విత్తనాలుగా అందించాలని కోరారు. తోటి రైతులు కూడా ఈ రకం చాలా అనుకూలంగా ఉందని, అధిక వర్షాలకు ముంథా తుఫానుకు కూడా పడిపోకుండా పంట నిలబడే ఉంది, చీడ పీడలు తట్టుకొని మంచి దిగుబడి ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు ఈ రకం యొక్క గుణగణాలు చూసి హర్షం వ్యక్తం చేశారు. శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం మధు, డాక్టర్ పి గోనియా నాయక్, డాక్టర్ జి శేషు, కళ్యాణి, ఏఈఓ, అభ్యుదయ రైతులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కుంగిన రోడ్డుకు మరమ్మతులు

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇటీవల కురిసిన మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న జఫర్‌గడ్ మండలంలోని హిమ్మత్‌నగర్, సూరారం రోడ్లను తక్షణమే మరమ్మత్తులు చేయాలని ఆర్అండ్‌బీ పంచాయితిరాజ్ శాఖకు ఆదేశించగా హిమ్మత్‌నగర్ సూరారం వైపు వెళ్లే దారిలో రోడ్డు కుంగిన ప్రాంతాన్ని స్టేషన్‌ఘనపూర్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య సందర్శించి పరిశీలించారు. ఎమ్మెల్యే తాత్కాలిక నిధుల నుంచి తక్షణమే రోడ్డు మరమ్మత్తు పనులు ఎల్లయ్య చేయించడం జరిగింది. రోడ్డు పనులు పూర్తి చేసినందుకు ఎమ్మెల్యే కడియం శ్రీహరికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# దళితులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి

### టిఎంపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు

**ప్రజాపక్షం/మంగపేట:**మండలంలో కమలాపూరం గ్రామంలోని దళిత కుటుంబాలను కలసి దళితవాడలో పర్యటించి దళితుల పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలంగాణ మాల పోరాట సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు అన్నారు గ్రామంలోని సమస్యలను పరిశీలించిన అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు దాటిన ఇప్పటివరకు దళితుల బ్రతుకులు మారలేదని దళిత వాడలు బాగుపడలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు ఎన్ని ప్రభుత్వాలు మారినా దళితుల బ్రతుకులు మారకుండా ఇంకా దిగజారిన పరిస్థితి చూస్తుంటే బాధ అనిపిస్తుంది అని అన్నారు. ఇప్పటికి దళితులపై దాడులు దౌర్జన్యాలు హత్యలు అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయని, దళితులలో చైతన్యం వస్తేనే ప్రభుత్వాలు పటిష్టంగా పనిచేసి దళితుల భద్రతకు అభివృద్ధికి తోడ్పడతాయని అన్నారు.

దళిత వాడలల్లో రోడ్లు డ్రైనేజీ మంచినీటి సౌకర్యాలు ఏమాత్రం కూడా లేవని కనీసం వాటిని పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు.ఈ ప్రభుత్వం దళితులకు ఇవ్వాల్సిన సబ్సిడీ పథకాలు సంక్షేమ పథకాలు వెంటనే అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితుల సంక్షేమానికి నిధులు కేటాయించి దళితులకు కావలసిన నిధులను విడుదల చేసి దళితుల అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మేడిపల్లి రాణి రాష్ట్ర జిల్లా మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పత్తి రైతులను ఇబ్బంది పెడుతూ సిసిఐ కొనుగోలు జరుపొద్దు

### స్థానిక తహసీల్దార్ ఇమామ్ బాబా షేక్



**ప్రజాపక్షం/చిట్యాల:**కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) వారు మిల్లర్లు క్రొరీల పేరుతో కొనుగోలు చేసి రైతులను ఇబ్బంది పెట్టే విధంగా కొనుగోలు జరుపకూడదని, రైతులు కూడా పత్తిలో తేమశాతం సరైన మోతాదులో ఉండే విధంగా, పత్తిలో కాయ ఎక్కువ మొత్తంలో లేకుండా ఉండే విధంగా రైతులు పత్తిని మిల్లులకు తీసుకురావాలని స్థానిక తహసీల్దార్ ఇమామ్ బాబా షేక్ అన్నారు. చిట్యాల మండలంలోని బాల మురుగన్, ఆంజనేయ కాటన్ మిల్లుల్లో తాసిల్దార్ ఇమామ్ బాబా షేక్ పత్తి మిల్లులను సందర్శించి రైతులతో మాట్లాడి పత్తిని పరిశీలించి కాటన్ మిల్లర్లతో, సిసిఐ అధికారులతో పత్తి కొనుగోల్లు జరుగుతున్న విధానాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ పత్తి రైతులు పత్తిలో తేమశాతం మోతదులో ఉండాలని, సిసిఐ రూల్స్ కు విరుద్ధంగా చేయకుండా చూసుకోవాలన్నారు. సీసీ అధికారులైనా పత్తి మిల్లర్లైన కాల పరిస్థితుల ప్రభావం వల్ల జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని రైతుల పట్ల పత్తి కొనుగోల్ల విషయంలో చూడాలని, పత్తి రైతులు కూడా పత్తిలో కాయ అధిక తేమ శాతం ఉండకుండా అమ్మకాలు జరుపుకోవలని రైతులను కోరారు. రైతులను కూడా క్రొరీల పేరుతో ఎవరు కూడా ఇబ్బంది పెట్టొద్దని తెలిపారు. బాలమురుగన్ కాటన్ మిల్ యజమాని సాయి, ఆంజనేయ కాటన్ మిల్ యజమాని బాలచందర్, సిసిఐ అధికారులు, మార్కెట్ కమిటీ అధికారులు,రైతులు తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ



**ప్రజాపక్షం/పాలకుర్తి:**మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 29 ంది నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద కుటుంబాలకు స్వంత ఇల్లు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్య లక్ష్యమన్నారు. ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక జరిగిందని, మరిన్ని అర్హులైన పేద కుటుంబాలను కూడా త్వరలోనే ఈ పథకంలో చేర్చే ప్రయత్నం జరుగుతోందని ఆమె చెప్పారు.

**లబ్ధిదారులకు సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ...**

మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిధి కింద మంజూరైన 111 మంది నిరుపేద లబ్ధిదారులకు రూ.38లక్షల 29వేల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలకు అండగా ఉండే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. పేద ప్రజలు అత్యవసర పరిస్థితులలో ఆర్థిక సహాయం అందించడం ద్వారా ప్రజల జీవితాలలో కొంత ఉపశమనం కలిగించడమేనన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** 2025–26 తెలంగాణ రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖ ద్వారా పట్టు దారం తీయుట ట్విస్టింగ్ 480 యూనిట్ల కొరకు దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతుందని జనగామ పట్టు పరిశ్రమ అధికారి నవీన్ పాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లాలోని చేనేత వస్త్ర తయారీదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆసక్తి గల చేనేత వస్త్ర తయారీదారులు తమ దరఖాస్తులతను జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారికి సమర్పించాల్సిందిగా కోరారు.

## దివ్యాంగులు యుడిఐడి సదరం క్యాంప్‌కు హాజరుకావాలి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జిల్లాలోని వివిధ రకాల వికలాంగులు కొత్తవారు, రెన్యువల్‌కు మీసేవలో యుడిఐడి వెబ్‌సైట్‌లో స్లాట్ బుకింగ్ చేసుకున్న వారు రసీదులో ఉన్న ఫోన్ నెంబర్‌కు మెసేజ్ వచ్చిన తేదీలలో జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన సదరం శిబిరానికి హాజరు కావాలని డిఆర్‌డిఏ పిడి వసంత ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 14 నుండి 28 వరకు సంబంధిత వికలాంగులకు డాక్టర్‌లచే క్యాంపులు నిర్వహించబడుతుందన్నారు. ఇతర వివరాలకు 80082 02287 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

## ఆయిల్ పామ్ పంటపై ప్రత్యేక శ్రద్ధ అవసరం: కలెక్టర్



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగు విస్తరణకి అధిక ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు అయ్యేలా క్షేత్రస్థాయిలో అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం అయిల్ ఫామ్ పంట విస్తరణ పైన ఉద్యన, వ్యవసాయ, సహకార శాఖ అధికారులతో కలెక్టర్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి తొందరగా పురోగతి కనబడాలని, ప్రతి పీఏసీఎస్ నుండి 5 మంది రైతులను ఆయిల్‌పామ్ సాగుకు గుర్తించాలన్నారు. ప్రతి ఏఈవో 50 ఎకరాలు లక్ష్యంగా గ్రామంలో ఉన్న పెద్ద రైతులను గుర్తించాలన్నారు. దేవాదాయ రిజర్వాయర్ కింద ఉన్న రైతులను ఆయిల్ ఫామ్ సాగుకు గుర్తించాలన్నారు. ఇప్పటి వరకు 63 మంది రైతులకు సంబంధించి 362 ఎకరాలు 715 టన్నులు గెలలు దిగుబడి వచ్చిందన్నారు.ఈ సమావేశంలో అధికారులు అంబికా సోని, కోదండరాములు, శ్రీధర్, శంకర్, పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

### టిపిటిఎఫ్ జిల్లా నాయకుడు శ్యామ్ సుందర్



**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:**గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశ్రమ పాఠశాలలో ఉన్న సమస్యల పరిష్కారం కొరకు టిపిటిఎఫ్ చేపట్టిన మూడు దశల ఉద్యమ కార్యక్రమంలో భాగంగా గురువారం టిపిటిఎఫ్ కన్నాయిగూడెం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బానోత్ కోటి, కె బాలరాజుల ఆధ్వర్యంలో మండలంలో ఆశ్రమ పాఠశాలలో కరపత్రం ఆవిష్కరణ చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ విద్యారంగం, ఉద్యోగుల పరిస్థితి చాలా దారుణంగా ఉందన్నారు. సుమారు పద్నాలుగు సంవత్సరాల నుండి ఉపాధ్యాయులు పోస్టులు, ముప్పై సంవత్సరాల నుండి నాలుగవ తరగతి ఉద్యోగుల, క్లర్క్ పోస్టులు మంజూరు చేయలేదన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరూ మూడు దశల ఉద్యమ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు జాజుల సురేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కల్లు గీత కార్మిక సంఘం కమిటీలో ములుగు మండలానికి ఇద్దరికి అవకాశం

**ప్రజాపక్షం/ములుగు:**కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కమిటీ సభ్యులుగా మునిగాల సుధాకర్‌గౌడ్, ఉయ్యాల మధుకర్ గౌడ్ గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కల్లు గీతా కార్మికులకు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని మధుకర్ గౌడ్, సుధాకర్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఈ నెల 8న ములుగులో జరిగిన కల్లు గీత కార్మిక సంఘం జిల్లా మహాసభలో జిల్లా కమిటీ లోకి మా మీద నమ్మకంతో ఎన్నుకున్న జిల్లా కమిటీకి, జిల్లా గీతా కార్మికులకు వారు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.
**గోవిందరావుపేట:**కల్లు గీత కార్మికుల సమ



స్యల పరిష్కారం కోరకు నిరంతరం పనిచేస్తామని సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రుద్ర బోయిన మల్లేష్ గౌడ్ జిల్లా కమిటి సభ్యులు సారయ్య గౌడ్ అన్నారు ఈ మెరకు ఈ నెల 8 న జరిగిన కేజీకేస్ జిల్లా మహా సభ లో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందిని వారు అన్నారు మా మీద నమ్మకంతో జిల్లా కమిటీ లోకి తీసుకున్నందుకు జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్ జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్‌లకు జిల్లా లోని గీత కార్మికులకు అభినందనలు తెలిపారు

# గ్రామ రెవెన్యూ రికార్డులు పరిశీలించిన కలెక్టర్



**ప్రజాపక్షం/శివ్వంపేట :** రైతుల వ్యవసాయ భూములకు సంబంధించిన సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మండలంలోని నవాబ్‌పేట రెవెన్యూ శివారులోని సర్వేనంబర్ 216లో గల వ్యవసాయ భూములను సర్వే అండ్ ల్యాండ్ రికార్డు జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, డిప్యూటి తహశీల్దార్ షఫియోద్దిన్‌తో కలసి గురువారం కలెక్టర్ పరిశీలించారు. గ్రామానికి చెందిన రైతు మోహన్‌రెడ్డి తమ భూముల గురించి గత 20 సంవత్సరాల నుంచి రెవెన్యూ కార్యాలయాల చుట్టు తిరుగుతున్నానన్న విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో క్షేత్రస్థాయిలో విచారణ నిమిత్తం కలెక్టర్ భూములను పరిశీలించారు. గతంలో నవాబ్‌పేట గ్రామంలో ఉన్న రెవెన్యూ రికార్డుల ప్రకారం గ్రామానికి చెందిన మోహన్ రెడ్డి కుటుంబసభ్యులకు సర్వేనంబర్ 23, 24 లలో సుమారు 44 ఎకరాల భూమి పట్టా భూమిగా గతంలో రికార్డులలో నమోదై ఉండేదని, కానీ గత 2002 లో నవాబ్‌పేట గ్రామంలో రెవెన్యూ అధికారులు రీసర్వే చేసినప్పుడు 23, 24 కు బదులు ఇవే భూములు 216 సర్వేనంబర్‌గా మారిపోయాయని మోహన్‌రెడ్డి దరఖాస్తు చేసుకోవడం జరిగింది. సర్వేనంబర్ 216 ప్రస్తుత రెవెన్యూ రికార్డుల ప్రకారం అసైన్డ్ భూములుగా నమోదు అయి ఉండి తీవ్రంగా నష్టపోతున్న విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాడు. రెవెన్య రీ సర్వే చేయడం వల్ల పట్టా భూములుగా ఉన్న తమ భూములన్ని కూడా లావని పట్టాలుగా రికార్డులలోకి వచ్చేశాయని బాధితులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చాడు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవాబ్‌పేట గ్రామంలోని సర్వేనంబర్ 216లో ఉన్న భూములను క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించడం జరిగిందని, రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామ ని ఆయన అన్నారు. అంతకుముందు శివ్వంపేట తహశీల్దార్ కార్యాలయంలోని రికార్డులు కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కమలాద్రి, డిప్యూటి తహశీల్దార్ షఫియోద్దిన్, ఆర్ఐ నిరంజన్, రైతులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి ప్రభుత్వ పాలిటెక్నిక్ హాస్టల్ ఘటనపై వాచ్‌మెన్ శేఖర్ విధుల నుంచి తొలగింపు

### జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :**ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఇస్మాయిల్ ఖాన్ పేట్ ఎస్సీ, ఎస్టీ బాలురు హాస్టల్‌లో చోటు చేసుకున్న ఘటనపై జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య స్పందించారు. సంఘటనపై పూర్తి నివేదికను కోరుతూ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్ ను తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ అందించిన వివరాల ప్రకారం నవంబర్ 12 రాత్రి హాస్టల్ వాచ్‌మెన్ శేఖర్ మద్యం సేవించి వండిన అన్నం గిన్నెలో కాళ్లు పెట్టిన ఘటన చోటు చేసుకుంది. సంగారెడ్డి పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ పి జానకి దేవి, ఇచ్చిన రిపోర్టు ప్రకారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఘటనకు భాద్యుడైన వాచ్‌మెన్ శేఖర్‌ను విధుల నుండి తక్షణము తొలగించడం జరిగిందని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. అలాగే కాంట్రాక్టర్‌కు హెచ్చరిక జారీ చేశారు. ప్రతి రోజు హాస్టల్ పర్యవేక్షణ కోసం ఒక ఉపాధ్యాయుని ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన ,పరిశుభ్రమైన భోజనం అందించాల్సిందిగా ప్రిన్సిపాల్‌ను హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వసతి గృహాలను పర్యవేక్షించాలని అధికారులకు ఆదనపు కలెక్టర్ ఆదేశించారు.

# వియత్నాంలో ఎఐ శిక్షణ ఇస్తున్న గీతం అధ్యాపకుడు



**ప్రజాపక్షం/ పటాన్‌చెరు :**గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాదులోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నిరంజన్ అప్పస్వామి వియత్నాంలోని హోచిమిన్ నగరంలో అంతర్జాతీయ విద్యా శిక్షణ కోసం వెళ్లారు. ఆయన నవంబర్ 10 నుంచి 22 వరకు వియోస్ డాంగ్ కళాశాలో కృతిమ మేదస్సు బిల్లర్ ట్యూబ్ క్యాంప్ చేయడం ద్వారా నేర్చుకొండి ఆలోచించడం ద్వారా నిర్మంచడండి అనే ఆచరణాత్మక కార్యశాలను నిర్వహిస్తున్నారు. రెండు వారాల ఈవర్క్ షాపులో చురుకైన అభ్యాసం ద్వారా విద్యార్థులను చైతన్య పరచడానికి ప్రయోగాలు చేయడానికి ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా సిద్ధాంతాని (థియరీ ) మించి నేర్చుకోవడానికి ఆయన సాయపడుతున్నాడు. కోడ్ సృజనాత్మకత ద్వారా తమ ఆలోచనలు ఏలా సజీవంగా వస్తాయో యువకులు , గ్రహించినప్పుడు వారిలో వెలుగును చూడడం ఎల్లప్పుడు సూర్తిదాయకంగా ఉంటుందని డాక్టర్ నిరంజన్ అన్నారు. నిజమైన అబ్యాసం అనేది ఉత్సుకత ,దైర్యంతో కలిసినప్పుడు జరుగుతుది. ప్రయత్నించడానికి విఫలమవడానికి మళ్లీ నేర్చువడానికి దైర్యన్ని ఇస్తుంది. వియత్నాంలో నేను చూపిన ఉత్సాహం వాతావరణం, ఆ నమ్మకాన్ని పునరుద్ఘాటిస్తుంది. అని డాక్టర్ నిరంజన్ వ్యాఖ్యానించారు. వియోన్ డాంగ్ కళాశాల అతిథ్యం సహకారానికి ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ అర్ధవంగమైన మార్పు కోసం తదుపరి తరం ఏఐ ఆవిష్కర్తలను పెంపోందించడానికి ఎదురు చూస్తున్నట్లు తెలిపారు.

# పాఠశాలలో బాలల దినోత్సవం



**ప్రజాపక్షం/హత్నూర:**హత్నూర మండలం నస్తీపూర్ గ్రామ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం విద్యార్థుల చేత కూరగాయాల సంత నిర్వహించారు. బాల బాలికలకు వస్తువుల కొనుగోలు ,ధరల గురించి అవగాహన కస్టమర్ల తో మాట్లాడే విదానం ఆకట్టుకున్నాయి. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ కార్యదర్శి యాదయ్య హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారం పై పట్టు దొరికే విధంగా విద్యార్థులకు క్షేత్ర స్థాయిలో శిక్షణ ఇచ్చినట్లు అయిందన్నారు. చిన్న తనం లోనే వస్తూ విక్రయాలపై శ్రద్ధ అలాగే నగదు తీసుకొని తిరిగి ఇచ్చే క్రమంలో లెక్కలు కూడా పిల్లలకు తెలిసి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాద్యాయుడు లోక్ నాథ్, సహా ఉపాద్యాయులు ,శ్రీనివాస్, వాలంటీర్, ప్రవాళిక ,పీల్డ్, అసిస్టెంట్ సాయులు ,నరసింహా రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## దొంగిలించిన బైకు ఆచూకీ లభ్యం



**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండల కేంద్రం లోని నస్కల్ రోడ్డు పరిధిలో బుధవారం రోజున మధ్యాహ్నం సమయంలో నిజాంపేట కు చెందిన కంది అభిలాష్ అను వ్యక్తి తన యొక్క ప్యాషన్ ప్లస్ మోటార్ సైకిల్స్ నం టిజి35 0567 గలది నిజాంపేట లోని మిర్చి మిల్ వద్ద పార్క్ చేసి తన పొలం వద్దకు వెళ్లి వచ్చి చూసేసరికి ఎవరో గుర్తు తెలియని దొంగలు తన బైక్ దొంగిలించుకొని వెళ్లగా కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్న క్రమంలో గురువారం రోజున సాయంత్రం సమయంలో స్థానికుల ద్వారా తెలిసినది. ఏమనగా ఒక మోటార్ సైకిల్ ను నిజాంపేట శివారులోని మావురం రాజు కు చెందిన వ్యవసాయ భూమి సమీపంలో పడేసినట్టు ఉన్నదని తెలియగా, పరిశీలించి చూడగా నిన్నటి రోజున దొంగతనం కాబడిన అభిలాష్ యొక్క ప్యాషన్ ప్లస్ మోటార్ సైకిల్స్ నం టిజి 35 0567 గుర్తించి, ఇద్దరు పంచుల సమక్షంలో స్వాదినం చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నిజాంపేట యస్ఐ, రాజేష్ తెలిపారు.

## నార్లాపూర్‌లో ఉచిత హెల్త్ క్యాంప్

**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండలం పరిధిలోని నార్లాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీల గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. నార్లపూర్ గ్రామస్తులకు ఉన్నటువంటి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకుని వారికి తగు సలహాలు సూచనలు అందించి ఉచితంగా టాబ్లెట్స్ లను పంపిణీ చేశారు. ఈ ఉచిత హెల్త్ క్యాంపులో 450 కు పైబడి ప్రజలు వినియోగించుకున్నారు. ఈ ఉచిత హెల్త్ క్యాంప్ ను వినియోగించుకున్న గ్రామస్తులు గొప్ప సేవ చేస్తున్నారు. ఇలాంటి గొప్ప సేవా గుణం కలిగిన నాయకుడే మాకు అవసరమని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు, ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించినటువంటి లీలా గ్రూప్ సభ్యులుపాల్గొన్నారు.

## నేటి నుండి కేంద్ర జిల్లా 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**ప్రజాపక్షం/సంగారెడ్డి :**జిల్లా గ్రంథాలయ సంస్థ సంగారెడ్డి యందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు వారం రోజుల పాటు తేది 1411 2025 నుండి 20112025 వరకు జిల్లా కేంద్ర గ్రంథాలయము సంగారెడ్డి వేదికగా నిర్వహించబడునని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ,కార్యదర్శి ఆధ్వర్యంలో తేది 1411 2025 నాడు ఉదయం 11.30 గంటలకు ప్రారంభోత్సవ కార్యక్రమము ముఖ్య అతిథుల చేతుల మీదుగా జరుపబడునని ఈ కార్యక్రమానికి పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుచున్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరం



**ప్రజాపక్షం/ హత్నూర:**మండంలోని దౌల్తాపూర్ గ్రామంలో పశు సంవర్దక శాఖ ,సత్యసాయి సేవా సమితి సంయుక్తంగా ఉచిత పశు వైద్య శిభిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భకోశ వ్యాదులకు చికిత్స లు 25 చూడి పరీక్షలు ,11 గొర్రెలకు ,మేకలకు నట్టల నివారణ మందులు 530 త్రాగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ హేమలత , సంద్యారాణి, జె. వి ఓ భాగ్య లక్ష్మి , జిఎం సుధాకర్ ,సత్యసమితి సభ్యులు విశ్వేశ్వర్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ప్రజలకు బస్టాండ్ లేక తీవ్ర ఇబ్బందులు

**ప్రజాపక్షం/వరంగల్‌టౌన్:** సిఎం రేవంత్ రెడ్డికి, మంత్రి కొండ సురేఖ, మాజీ సీఎం కేసీఆర్ కు ఉచిత పడవ ప్రయాణం కల్పిస్తున్నాం అంటూ ప్రకటన చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నిర్లక్ష్యం వల్ల వరంగల్ ప్రజలు బస్టాండ్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ అన్నారు.కాకతీయుల రాజధాని ఓరుగల్లులో బస్టాండ్ లేకపోవడం సిగ్గుచేటు అన్నారు.కాంట్రాక్టర్ల కమిషన్లపై ఉన్న శ్రద్ధ కాంగ్రెస్ పార్టీకి అభివృద్ధి మీద లేదని,మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి మార్క్ ఈ బస్టాండ్ అన్నారు.బస్టాండ్ పనుల్లో నిర్లక్ష్యం, ప్రమాద స్థాయిలో గుంతలు తీయడంతో నీళ్లు నిలిచి స్విమ్మింగ్ ఫుల్ లా మారిందని,బిఆరెస్, కాంగ్రెస్ పాపలకు వరంగల్ ప్రజలు కష్టాలు ఎదుర్కొంటున్నారని గంట రవి కుమార్ అన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మాయల మరాఠీ పార్టీలని గంట రవికుమార్ మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే వరంగల్ బస్టాండ్ పేరుతో నయవంచన చేస్తే.. ప్రస్తుత ఎమ్మెల్యే, మంత్రి కొండా సురేఖ అసమర్థతతో బస్టాండ్ నిర్మాణానికి నోచుకోవడం లేదని మండిపడ్డారు. చారిత్రక నగరమైన వరంగల్‌కు బస్టాండ్ నిర్మాణానికి ఒక్క అడుగు ముందుకు పడకపోవడంతో వరంగల్ ఆత్మగౌరవ పోరాటం మహాధర్నా 2 పేరుతో గురువారం బీజేపీ వరంగల్ బస్టాండ్ ఏర్పాటు ప్రాంతంలో కాంగ్రెస్ టిఆర్ఎస్ నాయకులకు ఉచిత పడవ ప్రయాణం వినూత్న నిరసన చేపట్టడం




జరిగిందన్నారు.రాష్ట్ర రెండో రాజధానిగా వరంగల్‌ను తీర్చిదిద్దుతామంటూ ప్రగల్భాలు పలుకుతున్న సర్కారు.. కనీసం వరంగల్ బస్టాండ్ నిర్మాణ పనులను చేపట్టడం లేదంటూ మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే కొండా సురేఖ మంత్రిగా ఉన్నా.. పట్టించుకోకపోవడం ఆమె అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు.ఎన్నికల ముందు అప్పటి బీఆర్ఎస్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కోట్ల రూపాయలతో కొత్త బస్టాండ్ నిర్మిస్తామంటూ ఇదిగో.. నమూనా బస్టాండ్ అంటూ మాయ మాటలు చెప్పి ఉన్నదానిని కూల్చాడని మండిపడ్డారు. ఆ తర్వాత కనీసం అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదన్నారు.కాకతీయుల ఆర్థిక రాజధానిగా, పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్న వరంగల్‌కు కనీసం బస్టాండ్ లేకపోవడం ఏంటని పర్యాటకులు ముక్కు మీద వేలు వేసుకుంటున్నారని వాపోయారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హృదయ్, అమృత్, స్మార్ట్ సిటీ వంటి ఎన్నో పథకాలకు భారీగా నిధులు కేటాయించి వరంగల్‌ను ప్రగతిదారిలో నడిపిస్తుంటే బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు మాత్రం ఓరుగల్లు చరిత్రను భ్రష్టు పట్టిస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు.వరంగల్ బస్టాండ్ నిర్మాణ పనులు ఒక్కఅడుగు ముందుకు పడకపోయినా ఇక్కడి బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఎందుకు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ రెండు పార్టీలకు ఓట్లు తప్ప వరంగల్ అభివృద్ధిపై కనీస పట్టింపులేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల భూముల్ని కబ్జా చేయడంలో.. సెటిల్‌మెంట్ పనుల్లో ఆ పార్టీల నేతలు బీజీబిజీగా ఉన్నారని, ఇక వారికి ప్రజా సమస్యలు ఏం పడతాయంటూ ఆరోపించారు. ఓరుగల్లు సమగ్రాభివృద్ధి, అస్థిత్వం, ఆత్మగౌరవం కోసం బీజేపీ పాటు పడుతుందన్నారు. ఓరుగల్లు అభివృద్ధి కోసం ఇక ఉద్యమాన్ని ఉధృతం చేసి ఉమ్మడి జిల్లా మంత్రుల, శాసనసభ్యుల ఇండ్లను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్, రత్నం సతీష్, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, రాష్ట్ర నాయకులు కంభంపాటి పుల్లారావు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, జలగం రంజిత్ రావు, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గజ్జేల శ్రీరాములు, జిల్లా, మండల పదాధికారులు, వివిధ మోర్చా జిల్లా అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు మహిళా మోర్చా పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**ప్రజాపక్షం/ఖానాపూర్:**మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని, పంట నష్ట సర్వే పారదర్శకంగా జరగడం లేదని నర్సంపేట మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎంఎల్ఏ పెద్ది పాల్గొని మాట్లాడుతూ ఇటీవల కురిసిన మొంథా తుఫాన్ వలన వరంగల్ జిల్లా వ్యాప్తంగా వేలాది ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. వరంగల్ జిల్లాలో ప్రధాన పంటలైన వరి, మొక్కజొన్న , పత్తి పంటలు పూర్తిగా నేలమట్టం అయ్యాయని, రైతుకు తీవ్ర నిరాశ కలిగిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటనలో ఒక్క రైతును పరామర్శించిన దాఖలాలు లేవని విమర్శించారు. పర్యటన పూర్తిగా కాలక్షేపమే తప్పా రైతులుక ఇండ్లు మునిగిన వారికి ఒరిగింది ఏమి లేదని మండిపడ్డారు. పంటనష్టంపై వ్యవసాయ శాఖ అధికారుల సర్వే అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల సూచనల మేరకే నడుస్తుం



దని ఇది అధికారులు మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. పార్టీలు మారితేనే పంట నష్ట సర్వేలో పేరు వస్తుందంటూ చిల్లర మాటలు మాట్లాడుతున్న అధికార పార్టీ నాయకులను హెచ్చరించారు. రైతులు పండించిన పంటలు ఒక దిక్కు యూరియా కొరతతో సగం నష్టం వాటిల్లడంతో నేడు తుఫాన్ వలన ఉన్న పంటలు పూర్తిగా సర్వనాశనం అయ్యాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి అధికారంలోకి వచ్చాక వీళ్ళ అసమర్థతతో మూడు కోట్ల రూపాయల నష్టపరిహారం నిధులు వెనక్కి పోయాయని అన్నారు. ఖానాపురం మండలంలో కొన్ని సెంటర్లలో మిల్లర్లు, అధికార కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకులు కుమ్మక్కై పొలాలు లేని వ్యక్తుల పేర్ల మీద వడ్లు పెట్టి ప్రభుత్వం, సివిల్ సప్లయి ద్వారా కోట్ల రూపాయలు దండుకున్నారని దీనిపై త్వరలో నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తానని తెలిపారు. తుఫాన్ వలన నష్టపోయిన రైతులందరూ రైతు వేదికలో తమ పట్టాదారు పాస్ పుస్తకాల జిరాక్స్, తమ పొలాలకు సంబంధించిన పత్రాలు ఇవ్వాలని రైతులకు సూచించారు. అధికారులు నష్టపరిహారం వివరాలు తీసుకొని పక్షంలో తమ గ్రామాల్లోని బిఆర్ఎస్ పార్టీ నాయకులను సంప్రదించాలని, ఎక్కడికక్కడ రైతు వేదికల ముందు రైతులతో కలిసి ధర్నా చేయడానికి బిఆర్ఎస్ పార్టీ సిద్దంగా ఉందని రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్, మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల సాధన కోసం రజకులంతా ఉద్యమించాలి

ప్రజాపక్షం / నర్సంపేట : సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు రజకులంతా రాజకీయాలు పక్కన పెట్టి ఐక్యంగా ఉద్యమించాలని తెలంగాణ రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు బొడ్డుపెల్లి కృష్ణ అన్నారు. నర్సంపేట మేరు భవన్ లోమామిడాల నర్సయ్య అధ్యక్షతన నియోజకవర్గ కార్యవర్గ సమావేశంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి చింతకింది కుమారస్వామితో మాట్లాడుతూ రజక వృత్తి దెబ్బతీసే విధంగా అగ్రకులాల వారే డ్రై క్లీన్ షాపులు పెడుతూ అదే షాపుల్లో కూలీలుగా చేర్చుకొని రజకుల బతుకుల్లో మట్టిగొడుతున్నారనీ అన్నారు. బీసీలైన రజకులు బీసీలతో పాటు కలిసి అగ్రకులాలకు ఓటు వేసిన ఫలితంగా అగ్రకులాల నేతలు అధికారంలో ఉండి చేతివృత్తులను నాశనం చేస్తూ కార్పొరేటీకరణను ప్రోత్సహిస్తున్నారన్నారు. పేదలకు విద్య వైద్యం ఉద్యోగాలు అందకుండా మొత్తం ప్రైవేటీకరణ చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో రజకులంతా నియోజకవర్గంలో ఏకతాటిపై వచ్చి అగ్రకుల ఆధిపత్యాన్ని



ఓడించాలన్నారు. రజకులకు ఉన్న సమస్యలను పరిష్కరించడానికి నియోజకవర్గం ఎమ్మెల్యే కి మెమోరాండం ఇవ్వాలని అన్నారు. కామారెడ్డి బీసి డిక్లరేషన్ బీసీలకు, చేతివృత్తిదారులకు, 42 శాతం రిజర్వేషన్లతో పాటు, వృత్తి బజార్లు ఏర్పాటు చేస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ హామీ ఇచ్చిందన్నారు. ఈ హామీను నిలబెట్టుకోవడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమవుతుంది అన్నారు, బీసీ రిజర్వేషన్లను అమలు చేయడానికి అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రధానమంత్రి మోడీపై ఒత్తిడి పెంచి స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్లు సాధించకుండా సమస్యను పక్కదారి పట్టించే విధంగా కోర్టుల చుట్టూ తిరగడం బీసీలను రిజర్వేషన్లు అనుభవించకుండా చేసే కుట్రలో భాగమే అన్నారు. రిజర్వేషన్ల కోసం బీసీల హక్కుల కోసం బీసీ హక్కుల సాధన సమితి సమగ్రమైన విధానంతో వ్యవహరిస్తుంది అన్నారు. మిగతా సంఘాల లాగా అధికార పార్టీలకు వంతపడే సంఘం తమది కాదని అన్నారు. బీసీల సమస్యలపై రిజర్వేషన్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలకు మెమొరండములు ఇవ్వాలని నవంబర్ 28న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు నిరసన దీక్షను చేపట్టాలని నిర్ణయించామన్నారు. ఈ సమావేశంలో రజక వృత్తిదారుల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇల్లందుల సాంబయ్య ,ఆరెల్లి ప్రభాకర, బొడ్డుపల్లి సాయిలు, కొల్లూరి లక్ష్మి నారాయణ, రాయరాకుల శ్రీనివాస్, గుడికందుల సదయ్య, పైళ్ల యాదగిరి, మునుకుంట్ల రమేష్,బర్ల యాకయ్య, కొల్లూరు శ్రీహరి, భోగి సాంబయ్య, ఉప్పుల వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు

## విలువైన చెట్ల నరికివేత, కలప అక్రమ తరలింపు

**ప్రజాపక్షం/వరంగల్‌టౌన్:** వరంగల్ నగరంలోని రంగంపేట ప్రాంతంలో గల ప్రభుత్వ మహిళా వృత్తి విద్యా కళాశాలను విద్యారణ్య ప్రభుత్వ మ్యూజిక్, డ్యాన్స్ అకాడమీ వారు తమ కళాశాలను నిర్వహించుకుంటామని తెలిపి, కళాశాలలో అభివృద్ధి పనుల నెపంతో సంబంధిత అధికారుల నుండి ఎలాంటి అనుమతులు పొందకుండానే కళాశాలలో దశాబ్దాల కాలంగా విరివిగా పెరిగిన విలువైన నల్ల తుమ్మ, ్థమ్మ, వేప, కానుగ, సుబాబుల్, జామ, మామిడి, ఉసిరి వంటి అనేక వృక్షాలను నరికివేసి, కలపను ప్రాంగణం నుండి అక్రమంగా బయటకి తరలించారు. ఈ విధంగా ప్రభుత్వ నియమ నిబంధనలను మరియు చట్టాలను ఉల్లంఘించి చెట్ల ధ్వంసం, కలప అక్రమ రవాణా చేసిన సంబంధిత బాధ్యులందరిపై శాఖాపరమైన, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ టెక్నికల్ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మేకల అక్షయ్ కుమార్ గురువారం హన్మకొండ జిల్లా అటవీ శాఖ అధికారికి ఫిర్యాదు చేసారు. అనంతరం జిల్లా అటవీశాఖ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గారికి ఘటన విషయాన్ని తెలియపరిచి బాధ్యులపై వెంటనే చర్యలుతీసుకోవాలని కోరారు. ఈసంధర్భంగా పాలిటెక్నిక్ విద్యార్థి జెఏసి నాయకులు దొడ్డిపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాదాసి ఉప్పలమ్మ భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం / హసన్ పర్తి :**గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని గుండ్ల సింగారం గ్రామానికి చెందిన హన్మకొండ మండల పార్టీ అధ్యక్షుడు మాదాసి అజయ్ తల్లి మాదాసి ఉప్పలమ్మ అనారోగ్యంతో మరణించగా గురువారం వారి నివాసానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఎమ్మెల్యే వెంట ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పుట్ట తిరుపతి,గ్రామ పార్టీ అధ్యక్షులు గాదె రాజయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నమిండ్ల భాస్కర్,యూత్ నాయకులు మదాసి దయాకర్, రాజేష్, మొలుగు వంశీ, జీవన్, పదీప్, రాజకుమార్, ప్రశాంత్, ప్రభు మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చలికాలం ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/వెంకటాపూర్:**రానున్న రోజులలో చలి తీవ్రత అధికంగా ఉండే అవకాశాలున్నందున వెంకటాపూర్ మండల ప్రజలు ఆరోగ్యపరంగా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ పలు సూచనలు చేశారు. ముఖ్యంగా వృద్ధులు చిన్నపిల్లలు జాగ్రత్తగా ఉంటూ చలిని తట్టుకునే విధంగా దుస్తులు ధరించాలని, అదేవిధం ఆస్తమా ఇతర శ్వాసకోశ వ్యాధులచే బాధపడుతున్నవారు వీలైనంతవరకు చలికి గురికాకుండా చూసుకోవాలని , చలిలో తిరగకుండా చూసుకుంటూ గోరువెచ్చని నీళ్లను త్రాగాలని దగ్గు, దమ్ము సరిది ఉన్నట్లయితే వైద్య అధికారిని సంప్రదించి తగు చికిత్స పొందవలసిందిగా కోరారు. పిల్లలలో ముఖ్యంగా ఐదు సంవత్సరాల లోపు పిల్లలలో గురక, ఎగశాస గుర్తించినట్లయితే తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొని వచ్చి తగు చికిత్స తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది చలికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించవలసిందిగా ఆదేశించడం జరిగింది.

## కబడ్డీ జిల్లా స్థాయి జూనియర్ బాల, బాలికల ఎంపిక

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** నెల 16వ తేదీన స్టేషన్‌ఘనపూర్ పట్టణంలోని శ్రీవాణి గురుకుల విద్యాలయంలో జిల్లాస్థాయి కబడ్డి క్రీడాకారుల ఎంపిక ప్రక్రియ ఉంటుందని జిల్లా కబడ్డి అసోసియేషన్ చైర్మన్ పోగుల సారంగపాణి, కబడ్డి అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎర్రోళ్ల కుమార్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కబడ్డి ఎంపిక ప్రక్రియకు వచ్చే క్రీడాకారులు తమ ఒరిజినల్ ఆధార్‌కార్డ్, ఎస్ఎస్‌సీ మెమో వెంట తీసుకుని రావాలన్నారు. మరిన్ని వివరాల కోసం 83282 11430, 90102 55898 నంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో కబడ్డి జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గట్టయ్య, కోశాధికారి ఏదునూరి ఉప్పలయ్య, ఫిజికల్ డైరక్టర్ సాంబన్న పాల్గొన్నారు.

# సురభిలో అరుదైన శాస్త్ర చికిత్స

## మెదడులో క్యాన్సర్ గడ్డ తొలగింపు..

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:**సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలోని సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో గురువారం అరుదైన శాస్త్ర చికిత్సను డాక్టర్లు విజయవంతంగా నిర్వహించారు. డాక్టర్ హాజీ పవార్ సాదిక్ అబ్బాస్ నేతృత్వంలో నంగునూర్ మండలం నర్మెట్ట గ్రామానికి చెందిన ఎల్లవ్వ(70)కు ఆరోగ్యశ్రీ ద్వారా మెదడుకు సంబంధించిన క్యాన్సర్ గడ్డను ఆపరేషన్ చేసి తొలగించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దీప్తిరావు మాట్లాడుతూ మిట్టపల్లి గ్రామం లాంటి పల్లెటూర్‌కు వచ్చి సేవలందిస్తున్న డాక్టర్ అబ్బాస్‌కు ధన్యవాదాలు తెలిపారు. సిద్దిపేట జిల్లాలోనే మొట్టమొదటి సారిగా మెదడుకు సంబంధించిన అతి పెద్ద సర్జరీ అని,సర్జరీ విజయవంతమై రోగి క్షేమంగా ఉన్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల వారికి కార్పొరేట్ వైద్య సేవలను ఆరోగ్యశ్రీ,అతి తక్కువ ఖర్చులతో సేవలు అందించాలన్న సురభి మల్టీ స్పెషాలిటీ చైర్మన్ సురభి హరీందర్‌రావు ఆలోచనలకు అనుగుణంగా సురభి హాస్పిటల్‌లో కార్డియాలజీ,యూరాలజీ,అంకాలజీ,న్యూరాలజీ,న్యూరో సర్జరీ,నెఫ్రాలజీ,గ్యాస్ట్రో ఎంటాలజీ,సర్జిరల్ గ్యాస్ట్రో ఎంటాలజీ తదితర సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ సేవలను గ్రామీణ ప్రాంతాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



**ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్త వహించాలి...**

ప్రస్తుత వాతావరణంలో వస్తున్న మార్పులతో ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సురభి హాస్పిటల్ మెడికల్ సూపరెండెంట్ డాక్టర్ దినేష్,డిప్యూటి మెడికల్ సూపరెండెంట్ డాక్టర్ శ్యాంరావులు అన్నారు. గురువారం సురభి వైద్య సంస్థల చైర్మన్ సురభి హరీందర్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకొని సిద్దిపేట పట్టణంలోని 20వ వార్డులో సురభి హాస్పిటల్ ఆధ్వర్యంలో వార్డు కౌన్సిలర్ రియాజుద్దీన్ చొరవతో ఉచిత మోగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 454మందికి పరీక్షలు నిర్వహించి 150మందికి ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యోగేందర్,న్యూరోసర్జన్ అబ్బాస్,డాక్టర్ జలపతి,డాక్టర్ బ్రహ్మం,పిఆర్‌ఓ పర్షరాములు పాల్గొన్నారు.

# 18న జరిగిన యువజన ఉత్సవాలు పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/సిద్దిపేట:** సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఈనెల 18న విపంచి కళా నిలయంలో నిర్వహించనున్న యువజన ఉత్సవాల పోస్టర్లను గురువారం సిద్దిపేట జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపి రఘునందన్‌రావు, కలెక్టర్ హైమావతిలు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యువజన ఉత్సవాలను విజయవంతం చేసేందుకు అందరు తమ వంతూ కృషిచేయాలన్నారు. ఉత్సవాల్లో ఏలాంటి పొరపాట్లకు తావివ్వద్దన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్. డిఆర్‌డిఓ జయదేవ్‌ఆర్య, జిల్లా క్రీడలు, యువజనఅధికారివెంకటనర్సయ్యపాల్గొన్నారు.

# మైనర్ విద్యార్థిని ప్రేమ పేరుతో వేధించిన యువకుడు అరెస్టు

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** మైనర్ విద్యార్థిని ప్రేమ పేరిట వేదించిన యువకున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు టూటౌన్ సిఐ ఉపేందర్ తెలిపారు. సిద్దిపేట జిల్లా కేసిఆర్ నగర్ డబుల్ బెడ్‌రూంలో నివాసముంటున్న ఎంపి సమీర్ (22) ఈ నెల 10న మైనర్ బాలిక ఇంటికి వెళ్లి తల్లిదండ్రుల్ని, కూతుర్ని ప్రేమిస్తున్నా?, పెళ్లి చేసుకుంటా అని గొడవ చేసినట్లు తెలిపారు. సమీర్‌పై బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈనెల 11న మహమ్మద్ సమీర్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గురువారం సమీర్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా 14 రోజులు జ్యూడిషియల్ రిమాండ్‌కు పంపినట్లు సిఐ తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండల కేంద్రంలోని భార్గవి గార్డెన్స్‌లో నర్రా సోమశేఖర్, కోమలత దంపతుల కూతురు భార్గవి, ప్రవీణ్ ముదిరాజ్ నూతన వధూవరులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్‌రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్, మల్లేశం, రవి, రాంసింగ్ నాయక్, సోమనర్సయ్య, సోమయ్య, వివిధ గ్రామాల పార్టీల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించిన బాలికల ప్రొటెక్షన్ సభ్యులు గోగుల సరిత

## మెనులో నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశం

**ప్రజాపక్షం/ సిద్దిపేట :**తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల ప్రొటెక్షన్ కమిటి సభ్యులు గోగుల సరిత సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల బుధవారం అకస్మీక తనిఖీ చేశారు. ఈసందర్భంగా గోగుల సరిత ముందుగా మధ్యాహ్నా భోజనాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజనం మెనుప్రకారం ఉన్నాయా లేదా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తర్వాత మెనులో నాణ్యమైన భోజనం ఇవ్వాలని, పరిశుభ్రంగా ఉండాలని, వండకంలో చాల జాగ్రత్తలు తీసుకోవాలని వంటవారికి సూచించారు. ఆనంతరం విద్యార్థినీల టాయ్‌లెట్స్‌ను పరిశీలించి , ఇంకా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధాయునికి సూచించారు. ఆనంతరం 9వ తరగతి క్లాస్ రూంకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అదనంగా తరగతి గదులు ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తానన్నారు. సాయంత్రం పాఠశాలవలో బయట నుండి వచ్చేవారు విద్యార్థినీలకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఈసమస్య పరిష్కారానికి పోలీసుల ప్రొటేక్షన్ తీసుకోవాలని ఆదేశించారు. ఆనంతరం పాఠశాల విద్యార్థులతో సమావేశం నిర్వహించి బాలల యొక్క ఆవశ్యకతను తెలిపారు. ఏలాంటి ఇబ్బందులు ఉన్న తనకు ఫిర్యాదు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వేల్ఫేర్ ఆఫీసర్ శారద, ప్రధానోపాధ్యాయులు నీలకంటి మనోహర్, ఎండిఎం ఇంచార్చి మల్లయ్య, సిద్దేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# బిసిల ధర్మా పోరాట దీక్ష

**ప్రజాపక్షం/హుస్నాబాద్:** 42 శాతం రిర్వేషన్స్ బిసిలకు రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తు బిసిజెఎసి పిలుపు మేరకు గురువారం హుస్నాబాద్ పట్టణంలో అంబేడ్కర్ చౌరస్తాలో ధర్మా దీక్షపోరాట చేపట్టారు. ఈ దీక్ష బిసిదీక్ష జెఎసికో కన్వీనర్ మేకల వీరన్న యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బిసినాయకులు మాట్లాడుతూ బిసిబిల్లు అమోదం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలుబాధ్యత వహించాలని వారు డిమాండ్ చేశారు. అఖిల పక్షాలు అన్ని కలిసి ఢిల్లికి బిసిబిల్లును తీసుకుపోయి అమోదం పోందే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తన భాధ్యత నేరవేర్చిందని మిగిలింది కేంద్రప్రభుత్వం పై ఉందని అన్నారు.బిసిల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుకులంగా ఉంటుందో ద్రోహిగా ఉంటుందో వారే తేల్చుకోవాలని అన్నారు. ఈ దీక్షలో కాంగ్రేస్ , బిఅర్ ఎస్ సి పి ఐ బి ఎస్ పి పార్టీలు జెఎసి , మాల మహానాడు , జనజాగృతి కళాసమితి బిసిల కుల సంఘూలు పాల్గోన్నారు. ఈ దీక్షలో సిద్దిపేట జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి, సహకార సంఘం చైర్మెన్ బి శివయ్య, బార్ అసోషన్ మాజీ అధ్యక్షుడు చిత్తారి రవిందర్, మాజీ ఎంపిపి అకుల వెంకన్న, బిఅర్ ఎస్ పట్టణ అద్యక్షుడు అన్వర్, బి ఎస్ పి నాయకుడు రవిందర్‌గౌడు, సిపిఐ జిల్లా సహయకార్యదర్శి గడిపే మల్లేశ్, ఓ యుజెఎసికాంగ్రేస్ నాయకులు గంపల శ్రీనివాస్, జెఎసినాయకులు లక్ష్మ న్ , కొంరయ్య, నాయిని రజిత, చిత్తారి పద్మ, కొడురి శ్రీనివాస్, నర్సగౌడు, గట్టు రాములు, కె. ప్రభాకర్, మార్క అనిల్,తో పాటుబిసి నాయకులు పాల్గోన్నారు.



# స్వర్ణ నిధి డిపాజిట్ పథకంపై అవగాహన

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు స్వర్ణ నిధి డిపాజిట్ పథకంపై కేంద్ర సహకార బ్యాంక్ మేనేజర్ కె. నాగభూషణం అవగహన సదస్సు నిర్వహించారు. గురువారం కళాశాలలో నిర్వహించిన ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండే డబ్బును పొదుపు చేయటం అలవర్చుకోవాలన్నారు. అలాగే స్వర్ణ నిధి డిపాజిట్ పథకం ప్రయోజనాలను తమ బ్యాంకు పనితీరు తెలిపారు. బ్యాకింగ్ సేవలు, ఆర్థిక అక్షరాస్యత, సైబర్ సెక్యూరిటీ మోసాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ షేక్ సమద్, కళాశాల ప్రిన్సి పాల్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థినులు క్రీడ, సాంస్కృతిక రంగాల్లో రాణించాలి

## ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను అభినందించిన ప్రిన్సిపాల్ రాంరాజ్



**ప్రజాపక్షం/నర్సంపేట :** విద్యార్థినులు చదువులతోపాటు క్రీడ, సాంస్కృతిక రంగాల్లో రాణించాలని బాలాజీ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మోర్తాల రాంరాజ్ అన్నారు. వరంగల్ జిల్లా యువజన శాఖ ఆధ్వర్యంలో బుధవారం వరంగల్‌లోని పోతన ఆడిటోరియంలో జరిగిన యువజన ఉత్సవాలలో బాలాజీ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినీలు అత్యంత ప్రతిభ కనబర్చి బహుమతులు గెలుపొందారు. ఉపన్యాసంలో భవ్యశ్రీ, పద్యరచనలో మౌనిక, వ్యాసరచన ఎస్‌కే రేష్మా, డ్రాయింగ్ సుమ పోటీల్లో అందరు విద్యార్థులు ద్వితీయ బహుమతులు సాధించారు. విజేతలకు జిల్లా యువజన అధికారి అనిల్‌కుమార్, జాతీయ జానపద కళాకారుడు కర్ణాకర్ చేతుల మీదుగా బహుమతులు అందించారు. గురువారం విద్యార్థినులను అభినందించారు. ఈకర్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ పొగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, అధ్యాపకులు రవీందర్, మధు, సురేష్, రాజ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలి

## వరంగల్ జిల్లా డిఇఒరంగయ్య నాయుడు

**ప్రజాపక్షం/రాయపర్తి:** విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని విద్యా శాఖాధికారి రంగయ్య నాయుడు అన్నారు. గురువారం మండలంలోని మైలారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డీఈఓ రంగయ్య నాయుడు పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులు ఆత్మ విశ్వాసం, పట్టుదలతో క్రమశిక్షణతో ఎంచుకున్న లక్ష్యాల కోసం పోరాడాలన్నారు. విద్యార్థులు నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొని ముందుకు పోడానికి సరైన విధంగా మంచి అలవాట్లను పెంపొందించుకోవాలన్నారు. శ్రమ పట్ల గౌరవభావాన్ని అలవర్చుకొని జీవితంలో వివిధ రకాలైన వృత్తులను ఎంచుకొని స్థిరపడాలన్నారు. విద్యార్థులు సామాజిక స్పృహతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మొక్కలు పెంచాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటలు, పాటలు, వ్యాయామంతోపాటు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెన్నంపల్లి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అజ్మీర ఉమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మూగజీవాలను అపహరించిన దొంగలముఠా అరెస్టు

**ప్రజాపక్షం / వేలేరు :** మండలంలోని మల్లికుదుర్ల గ్రామంలో ఇటీవల వరుస దొంగతనాలకు పల్పడి మూగజీవాలను అపహరించిన వ్యక్తులను గురువారం వేలేరు ఎస్సై ఎ సురేష్ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.ఈసంధర్భంగా ఎస్సై ఎ సురేష్ మాట్లాడుతూ వేలేరు మండలంలో రోజువారి విధులలో బాగంగా పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ చేయుక్రమంలో బాగంగా నీలిరంగు కారులో కొంత మంది వ్యక్తులు అనుమానాస్పదంగా ప్రవర్తిస్తూ పారిపోతుండగా వేలేరు,కొత్తకొండ మధ్యలోని ఎల్లమ్మ వాగు వద్ద కారు ఆపి వాహనాన్ని తనిఖీ చేయగా వారు పొంతనలేని సమాధానం చెప్పడంతో అనుమానం వచ్చి ఆరాతీయగా వారుమల్లికుదుర్ల గ్రామంలో వరుస దొంగతనాలకు పాల్పడడమేకాకుండా అదేగ్రామానికి చెందిన బొజ్జ రాజుకు సంబందించిన మేకలు,గొర్రెలను అపహరించిన వ్యక్తులు ఎ1)గండికోట సతీష్,ఎ2)గుంటపల్లి రాజాఫణీంద్ర,ఎ3)గణపురం సాయిచరణ్,ఎ4)భూక్య ఈశ్వర్,ఎ5)పెంటగాని శివ లు దొంగతనానికి పాల్పడి జనగామ జిల్లా ,చిలుపూరు మండలం,వెంకటేశ్వర్లపల్లికి చెందిన గండికోట సతీష్ తండ్రి యాదగిరి వ్యవసాయ బావి వద్ద ఉంచి కారులో హైదరాబాద్‌కు తరలించి అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్నారని వీరు కష్టపడకుండా ఈజీగా డబ్బులు సంపాదించాలని దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై ఎ సురేష్,ఎ ఎస్సై కిషన్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

**ప్రజాపక్షం/ఖానాపూర్:**ఖానాపురం సబ్ డివిజన్ పరిధిలో ఈ నెల 14న శుక్రవారం విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహించనున్నట్లు టిజిఎన్పిడిసిఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్ పర్సన్ వేణుగోపాలచారి తెలిపారు. విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల మార్పు, ఒల్టేజి పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల మార్పు, ఒల్టేజి హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్ల మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు, ఎక్కువ బిల్లులు రావడం, కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు వంటి సేవలను విద్యుత్ వినియోగదారులు వినియోగించుకోవాలని కోరారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండ మండల కేంద్రానికి చెందిన లబ్దిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి అందజేశారు. తోకల కుమార్‌కు రూ.58వేలు, సలీమాకు రూ.13వేల 500ల విలువైన చెక్కులను అందజేశారు. రంజిత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాల్లో ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, పట్టణ అధ్యక్షుడు ఈదునూరి సాయికృష్ణ, నర్సంపేట కోర్టు ఏజిపి బండి శివకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, మైనార్టీ కాంగ్రెస్ నాయకుడు ఎండి అన్వర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావుల తిరుపతి రెడ్డి, బూరుగు నరేష్, శివలాల్, తదితరులు పాల్గొన్నారు.

## సెరా లైఫ్ క్లినిక్ తనిఖీ

### హుజురాబాద్ డిప్యూటీ డిఎంహెచ్ఒ

**ప్రజాపక్షం/జమ్మికుంట:**జమ్మికుంట పట్టణంలో సెరా లైఫ్ క్లినిక్‌ను గురువారం హుజురాబాద్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ఎటువంటి రిజిస్ట్రేషన్ లేకుండా క్లినిక్ నడుపుతున్నారని, చట్టపరంగా రిజిస్ట్రేషన్ చేసుకుని క్లినిక్‌ను నడుపుకోవాలని, రిజిస్ట్రేషన్ వచ్చే వరకు క్లినిక్‌ను మూసివేయాలని సూచించారు. ప్రజలు ఎవరైనా అర్హత గల వైద్యులచే వైద్యం చేయించుకోవాలని, అర్హత లేని వైద్యులచే వైద్యం చేసుకోవద్దని, ప్రజలందరూ ప్రభుత్వ వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ రాజేందర్ రాజు, సిబ్బంది నరేందర్ తదితరులున్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

**ప్రజాపక్షం/జమ్మికుంట:**చదువు ప్రతి ఒక్కరి హక్కు అని, ప్రాథమిక దశ నుంచే మంచి క్రమశిక్షణతో విద్యార్థులు చదువుకుని భావి భారత పౌరులుగా ఎదగాలని జమ్మికుంట సిఐ సతీష్ అన్నారు. గురువారం పిఎస్‌కె ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పొనగంటి సాత్విక్ పటేల్ జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం గ్రామంలో మండల ప్రాథమిక పాఠశాలలో పొనగంటి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు పిఎస్‌కె ఫౌండేషన్ ఆద్వర్యంలో స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్



**ప్రజాపక్షం/ఎల్కతుర్తి :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు, సాదాబైనామా దరఖాస్తుల గురించి తహసీల్దార్ ప్రసాద రావు ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల రిపోర్టు ను కలెక్టర్ పరిశీలించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు, సాదాబైనామా దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని తహసీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా నాయబ్ తహసీల్దార్ రమేష్, తదితరులు ఉన్నారు.

## ప్రజల సహకారంతో అభివృద్ధి: యశస్వినిరెడ్డి



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** ప్రజల సహకారంతో అభివృద్ధి సాధ్యవుతుందని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. గురువారం దేవరుప్పుల మండలంలోని చిన్నమడూర్ గ్రామంలో విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ కోసం ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూములకు సంబంధించిన పరిహారం మొత్తం భూ నిర్వాసితులకు అందజేశారు. మొత్తం 27 మంది భూ యజమానులకు రూ.80లక్షల చెక్కులను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సహకారంతో అభివృద్ధి సాద్యమవుతుందని, చిన్నమడూరు గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయితే దేవరుప్పుల మండలం మొత్తం విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం అభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్ అండాలు, మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు శ్రీరామ్, అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## 4.5 కిలోల గంజాయి, మత్తు పదార్థాలు స్వాధీనం

### గంజాయి సరఫరా చేస్తున్న ఇద్దరిని పట్టుకున్న పోలీసులు



**ప్రజాపక్షం/నెక్కొండ:**గంజాయి సరఫరా చేస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకొని వారి వద్ద రూ.2.25 లక్షల విలువైన 4.5 కిలోల గంజాయి, మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు నెక్కొండ పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం నెక్కొండ బస్టాండ్ వద్ద గంజాయి సరఫరా చేస్తున్న ఇద్దరిని సిఐ సన్నాయిల శ్రీనివాస్ నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు, నెక్కొండ పోలీస్ బృందం సంయుక్తంగా నమ్మదగిన సమాచారం ఆధారంగా దాడి చేసినట్లు తెలిపారు. పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించిన ఇద్దరిని పట్టుకొని విచారించగా వారి వివరాలు ఇలా ఉన్నాయి. పాల్వంచ మండలానికి చెందిన కంపల్లి రామకృష్ణ, రావూరి వెంకటేష్‌లు గంజాయిని తక్కువ ధరలకు కొనుగోలు చేసి వరంగల్ ప్రాంతంలో ఎక్కువ ధరలకు విక్రయిస్తూ లాభాలు పొందాలనే ఉద్దేశ్యంతో ఈ వ్యాపారం చేస్తున్నట్లు తెలిపారు. వారి వద్ద 2.25లక్షల విలువైన 4.5కేజీల గంజాయి, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మహేందర్, పోలీస్ సిబ్బంది, హోంగార్డులు, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లా విద్యారంగంలో వినూత్న కార్యక్రమాలు భేష్

### కలెక్టర్‌ను ప్రశంసించిన విద్యాకమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:**కరీంనగర్ జిల్లాలో కలెక్టర్ పమేలా సత్పతి నేతృత్వంలో విద్యారంగ అభివృద్ధికి చేపట్టిన వినూత్న కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ప్రశంసించారు. దాదాపు 20 అంశాలపై విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేకంగా వినూత్న కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. గురువారం సాయంత్రం కరీంనగర్ లోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌజ్‌లో జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి చేపట్టిన సంస్కరణలు, వినూత్న కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులతో ఆకునూరి మురళి సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యారంగ అభివృద్ధికి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను ఒక్కొక్కటి పవర్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ ఆకునూరి మురళికి వివరించారు. జిల్లా కలెక్టర్ ఇచ్చిన పవర్ ప్రజెంటేషన్ ఆద్యంతం ఆకట్టుకుంది. విద్యా కమిషన్ చైర్మన్ ప్రత్యేకంగా ఒక్కొక్క అంశంపై క్షుణ్ణంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలు బాగున్నాయని కలెక్టర్ పమేలా సత్పతిని అభినందించారు. పాఠశాలల్లో బుధవారం బోదన, స్నేహిత, కాన్షియస్ క్లబ్‌ల ఏర్పాటు, ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రామ్స్, విటమిన్ గార్డెన్స్ ఏర్పాటు, ఇండియన్ సైన్ లాంగ్వేజ్, గణితం సైన్స్ ఒలంపియాడ్, టెట్ ఎడ్ సమ్మర్ క్యాంపుతో పాటు వివిధ రకాల వినూత్న కార్యక్రమాలపై కలెక్టర్ పవర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కరీంనగర్ జిల్లాలో అద్భుతమైన కార్యక్రమాలు చేపడుతూ మంచి ఫలితాలు సాధించడం పట్ల విద్యా కమిషన్ చైర్మన్ సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో పాఠశాలల పనితీరు విద్యార్థుల హాజరు ఫలితాలు ఉపాధ్యాయుల వివరాలు హాజరు శాతం అన్ని విషయాలను సమగ్రంగా కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో చేపడుతున్న వినూత్న కార్యక్రమాలను సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రితో చర్చించి రాష్ట్రవ్యాప్తంగా వినూత్న కార్యక్రమాలు అమలయ్యేలా తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యారంగం అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు.

## రైతుల రక్షణకు మార్కెట్ శాఖ సత్వర చర్యలు

### మార్కెటింగ్ అధికారి సురేఖ



**ప్రజాపక్షం/నెక్కొండ:**రైతుల రక్షణకు మార్కెట్ శాఖ చర్యలు చేపట్టిందని జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ అన్నారు. జిల్లా కలెక్టర్ వరంగల్ ఆదేశాల మేరకు జిల్లా మార్కెటింగ్ అధికారి కె సురేఖ నెక్కొండలోని శ్రీ దుర్గ కాటన్ ఇండస్ట్రీస్‌ను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన ఆమె మిల్లులు పత్తి కొనుగోలు సమయంలో ఎలాంటి కటింగ్‌లు చేస్తున్నారా అని ప్రశ్నించగా రైతులు ఎలాంటి కటింగ్‌లు చేయడం లేదని తెలిపారు. అయితే కప్పస్ కిసాన్ యాప్ ద్వారా తమ వివరాలు పూర్తిగా కనబడడం లేదని కొందరు రైతులు తెలిపారు. దీనిపై సురేఖ మిల్లుల యాజమాన్యం, సిసిఐ అధికారులు మార్కెట్ సిబ్బందికి రైతులు స్వేచ్చగా, నష్టపోకుండా తమ పత్తిని అమ్ముకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ వినాయక్, మార్కెట్ సభ్యుడు బొమ్మెరాబోయిన రమేష్, మార్కెట్ సిబ్బంది రైతులు రామారావు, విజేందర్, మర్రి కుమారస్వామి, జాటోత్ తిరుపతి, బాదవత్ సంతోష్, రాము, మెడిద వెంకన్న, సాయిరెడ్డిపల్లి తదితరులు పాల్గొన్నారు.

## శాతవాహన ఆర్ట్స్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన

**ప్రజాపక్షం/కరీంనగర్:**శాతవాహన విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాలులో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుజాత అధ్యక్షతన యాంటీ ర్యాగింగ్, మహిళా భద్రత మాదకద్రవ్య నియంత్రణపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సంధర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య రవికుమార్ జాస్తి మాట్లాడుతూ తోటి విద్యార్థులతో సోదర భావంతో ఉండాలని, ర్యాగింగ్‌ను అరికట్టడానికి ప్రయత్నాలు చేయాలని కోరారు. నేటి సీనియర్ విద్యార్థులు ఒకప్పుడు జూనియర్ విద్యార్థులని మరవరాదన్నారు. ర్యాగింగ్ చేసినట్లు తెలిస్తే కళాశాల నుంచి డిస్మిస్ చేయడమే కాకుండా పోలీసు కేసు నమోదవుతుందని తెలిపారు. కొత్తపల్లి సిఐ కోటేశ్వర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ విద్యార్థులు విలువలతో ఇతరులకు ఆదర్శంగా ఉండాలన్నారు. చదువు కోసం వచ్చిన కొందరు మాదకద్రవ్యాలతో జీవితం పాడు చేసుకుంటున్నారని వాపోయారు. ఈ విషయంలో ఇంటలిజెన్స్ వర్గం చాలా క్రియాశీలకంగా పనిచేస్తుందన్నారు. మాదకద్రవ్యాలు కలిగి ఉండడం, సేవించడం చట్టరీత్యా నేరమని, శిక్షార్హులవుతారని తెలిపారు. షీటీమ్స్ విభాగానికి చెందిన సిఐ శ్రీలత మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ పేరుతో అమ్మాయిలను ఎటువంటి వేధింపులకు గురిచేయవద్దని, కేసు నమోదైతే జీవితంలో వారికి ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగం రాదని, అమ్మాయిలు తోటి అమ్మాయిలతో బాధించే విధంగా మాట్లాడవద్దని తెలిపారు. కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ డా.హరికాంత్, పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల సాధనకు బిసి జెఎసి ధర్మపోరాట దీక్ష

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:**బిసిలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ల సాధనకై కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావం కోసం బిసి జేఏసీ నాయకుడు దొగ్గలి శ్రీధర్ ఆద్వర్యంలో స్థానిక కలెక్టరేట్ రోడ్‌లో ధర్మ పోరాట దీక్ష చేపట్టారు. ముఖ్య అతిధులుగా బిసి సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్, ఆది మల్లేశంలు హాజరై మాట్లాడుతూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచడానికి పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు ఎవరో ఇచ్చే బిక్ష కాదు అని, అది తమ హక్కు అన్నారు. మేమెంత మాకంత వాటాలు కావాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 16న రన్ ఫర్ సోషల్ జస్టిస్, 18న ఎంపిలతో ములాఖత్, 23న అఖిలపక్ష సమావేశాలు నిర్వహిస్తున్నామని, డిసెంబర్ మొదటి వారంలో ఢిల్లీలో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.